మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు

సోమవారం | 04 | మే | 2026 పేజీలు : 12

# అనకాపల్లి - చర్లపల్లి ట్రైన్ కు జెండా ఊపిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్,అనకాపల్లి ఎంపీ

- మూడు కొత్త రైళ్లకు
శ్రీకారం - జిల్లా రైల్వే కనెక్టివిటీకి కొత్త దిశ
- అనకాపల్లి - తిరుపతి రైలు మే 8న ప్రారంభం
- అనకాపల్లి - సోలాపూర్ రైలు ఇదే నెలలో ప్రారంభానికి సిద్ధం
- 18 కోట్లతో రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగవంతం
- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్
అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్






2వ పేజీలో

**అనకాపల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో మరో కీలక మైలురాయిని చేరుకుందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సిఎం రమేష్ అన్నారు. అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో నూతనంగా ప్రారంభించిన

# మృత్యుపాశాలుగా మారుతున్న ఆనందపురం రహదారులు

- విగతజీవులుగా వాహనదారులు
- అడుగడుగునా ప్రమాదఘంటికలు
- ప్రమాదాలకు బ్రేక్ పడేదెప్పుడు?






2వ పేజీలో

**ఆనందపురం , మే 03 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలోని ఆనందపురం పరిసర ప్రాంతాల్లో రహదారుల దుస్థితి రోజురోజుకు విషమరూపం దాల్చుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. అభివృద్ధి పేరుతో చేపట్టిన పనులు సక్రమంగా పూర్తి కాకపోవడం, మరమ్మత్తుల పట్ల నిర్లక్ష్య ధోరణి కొనసాగడం వల్ల ఈ రహదారులు మృత్యుపాశాలుగా మారినట్లు

# పేదలకు సంజీవిని..ముఖ్యమంత్రి సహాయనిధి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



2వ పేజీలో

**కోటబొమ్మాళి , మే 03 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్య పరిరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నియోజకవర్గానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 5 లక్షల చెక్కులను మంత్రి

# శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహణకు సమన్వయ సమావేశం

## హాజరు కావాలని అధికారులకు ఆదేశం : జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

**అల్లూరి జిల్లా ( పాడేరు ) , మే 03 ( మనం న్యూస్ ) :** శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర ఈ నెల తేది: 17, 18, 19న జరగనన్న మహోత్సవాలను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించేందుకు గాను సోమవారం మధ్యాహ్నం 02:00 గంటలకు పాడేరులోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్న ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు



2వ పేజీలో

# పేదలకు సంజీవిని.. ముఖ్యమంత్రి సహాయనిధి

**ఒకటి తరువాయి** అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటి వరకు నియోజక వర్గం, పరిధిలో కాకుండా ఇతర నియోజకర్గాలకు చెందిన లబ్ధిదారులకు రూ.3.28 కోట్లు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, ఈ సహాయం పేదలకు నిజమైన ఆశాజ్యోతి అవుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అలాగే విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి మంత్రి అచ్చెన్నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దరఖాస్తు చేసిన వెంటనే మానవతా దృక్పథంతో సహాయం అందుతున్నందుకు ముఖ్యమంత్రి పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లబ్ధిదారులు వివరాలు**

కొర్లాపు శేఖరరావు, నందిగా మండలం, పెంటూరు , 85,946, బొడ్డ తరుణ్ కుమార్,,నందిగాం మండలం, మెండిరాయివలస, 10,9794,బెహార సవరయ్య మరణం,నందిగాం మండలం, నౌవగాం, 47,901,పట్ట జగ్గారావు కోటబొమ్మాళి, తిలారు, 65,918,పొన్నాన చిన్నారావు, బీపుర్లపాడు, 43,975,అక్కురాడ త్రినాధరావు, కమలనాథపురం, 20,000,మడపాల రామమూర్తి, మెదుగవలస, 31084, కింతలి అమ్మాయమ్మ, దామోదరపురం 68,000 లబ్ధిదారులకు పంపిణీ చేశారు,

## శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహణకు సమన్వయ సమావేశం

**ఒకటి తరువాయి** గుమ్మడి సంధ్యారాణి, అధ్యక్షతన,జిల్లా కలెక్టర్, మొదకొండ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు సమక్షంలో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జాతర నిర్వహణలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన విధులకు సంబంధించి సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళికతో సమావేశానికి రావాలని సూచించారు.?జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు. కావున అధికారులు ఎవరూ మినహాయింపు లేకుండా సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## స్పా ముసుగులో వ్యభిచారం.. నలుగురు మహిళలు, ఇద్దరు విటుల అరెస్టు

**సీతంపేట , మే 03 ( మనం న్యూస్ ) :** స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం జరుగుతుండడంతో పోలీసులు దాడిచేసి నలుగురు మహిళలు, ఇద్దరు విటులతో సహ నిర్వాహకులను అరెస్టు చేశారు. ద్వారకానగర్ రెండో లైన్ జీవీకే టవర్స్ రెండో అంతస్థులో బెల్ల థాయ్ స్పా, ఫుట్ రిలీఫ్ సెంటర్‌ను దాసరి కొండయ్య, వడ్డె స్వప్న అనే ఇద్దరు నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్‌కు మేనేజర్‌గా గాంధీ సాయికుమార్, రిసెప్షనిస్ట్‌గా మేడిశెట్టి రేవతి పనిచేస్తున్నారు. స్పా పేరుతో మగవారికి ఆడవారితో మసాజ్ చేయించడంతో పాటు వ్యభిచారం నిర్వహిస్తున్నారు. దీనిపై అందిన సమాచారం మేరకు ద్వారకా సీఐ వెంకటరమణ, టాస్క్‌ఫోర్సు పోలీసులతో కలిసి ఆదివారం దాడి చేశారు. పోలీసులు దాడి చేసిన సందర్భంలో కుమార్ ప్రభు, తొంగ దేముడునాయుడు మసాజ్ చేయించుకుంటూ పట్టుబడ్డారు. వారికి ఇద్దరు మహిళలు అర్ధనగ్నంగా మసాజ్ చేస్తున్నట్టు గుర్తించారు. స్పా సెంటర్‌లో పనిచేస్తున్న నలుగురు మహిళలను, వారి నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక డీవీఆర్, లెనోవా ట్యాబ్, రూ.14,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు స్పా నిర్వహణకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ మహిళలను శక్తి సదన్ హోమ్‌కు తరలించారు.

# అనకాపల్లి - చర్లపల్లి ట్రైన్ కు జెండా ఊపిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్,అనకాపల్లి ఎంపీ

**ఒకటి తరువాయి** అనకాపల్లి చర్లపల్లి రైలును అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ , జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్,అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు రైల్వే అధికారులతో కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ముందుగా రైలులో ఉన్న ప్రయాణికులతో ఎంపీ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సదుపాయాలు, ఈ రైలు అవసరం, ప్రయోజనాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ఢిల్లీ రైల్వే బోర్డుతో ప్రత్యేకంగా చర్చలు జరిపి మూడు కొత్త రైళ్లను మంజూరు చేయించామని తెలిపారు. అనకాపల్లి -- చర్లపల్లి (హైదరాబాద్) మధ్య నడిచే రైలు ఈరోజు నుంచే రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌గా ప్రారంభమైందని తెలిపారు. ఉద్యోగ, వ్యాపార, విద్య అవసరాల కోసం హైదరాబాద్ వెళ్లే వేలాది మందికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అనకాపల్లి -- తిరుపతి రైలు మే 8న ప్రారంభమవుతుందని, శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. అనకాపల్లి -- సోలాపూర్ రైలు కూడా ఇదే వారంలో అందుబాటులోకి రానుందని వెల్లడించారు. అభివృద్ధి, లాజిస్టిక్స్, సంక్షేమ పథకాలు, పారిశ్రామికీకరణ రంగాల్లో అనకాపల్లి జిల్లా దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనకాపల్లి గురించే చర్చ జరుగుతోందని, కొత్త పరిశ్రమలతో కనెక్టివిటీ మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.రూ. 18 కోట్లతో చేపట్టిన రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఆర్‌ఓబీ , ఆర్‌యూబీ నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతమైందని వెల్లడించారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో వందే భరత్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కోసం చర్యలు తీసుకుంటామని ఎంపీ తెలిపారు. ప్రయాణికుల రద్దీ, అవసరాలను పరిశీలించి అనుకూల నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తామన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రైల్వే పనులన్నింటినీ త్వరలో పూర్తి చేసి, "రైల్వే శాఖకు సంబంధించి ఎలాంటి పనులు మిగలకుండా అనకాపల్లిని అభివృద్ధి చేస్తాం అని స్పష్టం చేశారు.

# మృత్యుపాశాలుగా మారుతున్న ఆనందపురం రహదారులు

**ఒకటి తరువాయి** స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల నుండి గ్రామీణ మార్గాల వరకూ ఎక్కడ చూసినా గుంతలు, చెదిరిపోయిన ఉపరితలాలు, నీటితో నిండిపోయిన లోతైన గాడులు కనిపిస్తూ వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా వెల్లంకి, క్రాస్ రోడ్డు, బోయపాలెం, నీళ్ల కుండీలు, మిందివానిపాలెం, దుక్కువానిపాలెం టోల్ గేట్ పరిసర ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతాల మధ్య ప్రయాణం చేయడం వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. వర్షాకాలంలో గుంతలు మరింత ప్రమాదకరంగా మారి, అవి స్పష్టంగా కనిపించకపోవడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతి అడుగులోనూ ప్రమాదఘంటికలు మోగుతున్నప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రాత్రివేళల్లో తగిన ప్రకాశ వసతులు లేకపోవడం, హెచ్చరిక సూచనలు లేకపోవడం పరిస్థితిని మరింత విషమంగా మారుస్తోంది. వేగంగా ప్రయాణించే వాహనాలు అకస్మాత్తుగా గుంతల్లో పడటంతో నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, విద్యార్థులు



అత్యధికంగా ప్రమాదాలకు గురవుతున్న వర్గాలుగా నిలుస్తున్నారు. స్థానికులు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టడం తప్ప శాశ్వత పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని నిర్మాణాలు, పర్యవేక్షణ లోపాలు, పనుల్లో పారదర్శకత కొరత వంటి అంశాలు ఈ దుస్థితికి మూలకారణాలుగా భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వాహనదారులు వి గతాజీవుల్లా మారి ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేయాల్సి వస్తోంది. అత్యవసర సేవలు సైతం సమయానికి చేరుకోలేని దుస్థితి నెలకొనడం ప్రజల్లో ఆందోళనను మరింత పెంచుతోంది. రహదారుల పునర్నిర్మాణం తక్షణమే చేపట్టకపోతే మరిన్ని ప్రమాదాలు సంభవించే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టి, రహదారులను పునర్నిర్మించి శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. లేదంటే ఈ మృత్యుపాశాలు మరెన్ని అమాయక ప్రాణాలను బలితీసుకుంటాయో అన్న భయాందోళనలు ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి.

# గాలివాన బీభత్సం..
# తాడిచెట్టు విరిగి రేకుల ఇల్లు ధ్వంసం




**రాంబిల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** రాంబిల్లి మండలం వాడ నరసాపురం లో ఆదివారం ఉదయం గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ ఈదురుగాలులు, వర్షం కారణంగా గ్రామానికి చెందిన కొమ్మోజి సన్యాసిరావు ఇంటి పక్కన ఉన్న భారీ తాడిచెట్టు వేరుతో సహా విరిగి పడింది. చెట్టు నేరుగా కరెంటు స్తంభంపై పడడంతో స్తంభం కూడా విరిగి, చెట్టుతో పాటు రేకులతో నిర్మించిన ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటన పగటిపూట జరగడం వల్ల ప్రాణనష్టం తప్పినప్పటికీ, కుటుంబం తీవ్ర ఆస్తి నష్టాన్ని ఎదుర్కొంది. ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. ఇంటి సామగ్రి మొత్తం చెత్తాచెదారుగా మారింది. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టగా, విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. విరిగిపోయిన విద్యుత్ స్తంభం కారణంగా కొంతసేపు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది. గ్రామస్తులు చెబుతున్నదేమిటంటే, ఇటీవలి కాలంలో గాలివానలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని. ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ప్రమాదం తప్పేదని వారు అంటున్నారు.

**నష్టపరిహారం కోరుతూ విజ్ఞప్తి**

ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. తక్షణ సహాయం అందించి, నష్టపరిహారం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న చెట్లు, బలహీనమైన విద్యుత్ స్తంభాల ను గుర్తించి తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బ్లూమీ బడ్స్ సమ్మర్ క్యాంప్




**గాజువాక , మే 03 ( మనం న్యూస్ ) :** అగనంపూడి ఆర్‌హెచ్ సి కొండయ్య వలస గ్రామంలో బ్లూమీ బడ్స్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో నూతన గదులు ప్రారంభం సమ్మర్ క్యాంప్ ముఖ్య అతిథి బలిరెడ్డి సత్య నారాయణ సమ్మర్ క్యాంప్ ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా జ్ఞానాన్ని క్రమశిక్షణ అలవర్చుకోవడాని సృజనాత్మకమైన నైపుణ్యాలను మెరుగుపరచు కోవడానికి ఇటువంటి సమ్మర్ క్యాంపులు ఎంతో దోహత పడతాయి కావున తల్లిద ండ్రులు తమ పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా స్కూలు డైరెక్టర్ పట్టా త్రివేణి మాట్లాడుతూ మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని అత్యంత తక్కువ ఫీజుతో హ్యాండ్‌రైటింగ్, కాలియోగ్రఫీ, బేసిక్ లాంగ్వేజెస్, మ్యాథ్స్ మరియు సైన్స్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు కంచపాటి వెంకట్ నరసింహమూర్తి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయిన సన్యాసి రావు, బోయిన అప్పలనాయుడు మాస్టర్, పట్టా సురేష్, పట్టా జగదీష్, పట్టా దివ్య మరియు పట్టా ధన, పట్టా త్రినాధరావు,శానం వెంకట సందీప్, సాయి న భరత్ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

# గాజువాక లో ఫ్యామిలీ కోర్ట్ ఏర్పాటు



**గాజువాక , మే 03 ( మనం న్యూస్ ) :** గాజువాక కోర్టు లో కొత్తగా మరొక అడుగు ముందుకు వేస్తూ ఫ్యామిలీ కోర్టు ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ రవినాథ్ తిల్హరి చేతుల మీదుగా ప్రారంభించారు.రవి చీమలపాటి జడ్జ్ హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ విశాఖపట్నం చిన్నంశెట్టి రాజు సమక్షంలో గాజువాక కోర్టు న్యాయమూర్తులు VIII ఎడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ ఎస్ కవిత,XIII అడిషనల్ డిస్టక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జిషణ్ముఖ రావు, థర్డ్ ఎడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ వి పల్లవి,ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ ఎంవి శేషమ్మ,అడిషనల్ సివిల్ జడ్జ్ కం అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ వై శ్రీలక్ష్మి,జూనియర్ సివిల్ జడ్జ్ ఏ రమేష్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ఫ్యామిలీ కోర్టు ప్రారంభోత్సవం జరిగిం ది.గాజువాక బార్ కి ఎన్నో సంవత్సరాల కలగా మిగిలిన ఫ్యామిలీకోర్టు కల నెరవేరింది. దీనివలన ఫ్యామిలీ కేసులన్నీ గాజువాకలో ఫైలింగ్ జరగడం వలన కక్షిదారులకు కొంత ఊరట లభిస్తుంది. ఈ కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వేణు, మహిళ ప్రతినిధి అండి బోయిన లక్ష్మి, ఉపాధ్యక్షులు నాగదేవి, సెక్రెటరీ జ్యోతి, ట్రెజరర్ ఆదిలక్ష్మి, జాయింట్ సెక్రెటరీ సీత మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ మల్లిక, వెంకట్, లక్ష్మి, శ్యామ్,లక్ష్మణ్,రమణ,సీనియర్ న్యాయ వాదులు, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నర్సీపట్నంలో అదనపు న్యాయస్థానాలు ప్రారంభం

**- ప్రారంభించిన గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు - సాకారమైన సంవత్సరాల కల**






**నర్సీపట్నం, మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ప్రస్తుతం ఉన్న న్యాయస్థానాలకు అదనంగా న్యాయస్థానాలను ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మరియు రెండవ అదనపు సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్), ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులను గౌరవ హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హరి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్యఅతిథిగా మరో హైకోర్టు న్యాయమూర్తి రవి చీమలపాటి హాజరయ్యారు. ఈ ప్రారంభ కార్యక్రమంతో కోర్టు ప్రాంగణం వివిధ శాఖలకు చెందిన అధికారులు న్యాయవాదులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా గౌరవ హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హరి మాట్లాడుతూ, గౌరవప్రదమైన న్యాయవాద వృత్తి విలువలు పెంచేలా కృషి చేయాలని యువ న్యాయవాదులకు సూచించారు. గౌరవ హైకోర్టు న్యాయమూర్తి రవి చీమలపాటి మాట్లాడుతూ, తన చిన్నతనంలో నర్సీపట్నం తో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యువ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదులను గౌరవించడం ద్వారా మరింత ఉన్నతంగా ఎదుగుతారని సూచించారు. ఏదైనా ఒక విషయాన్ని ఒక వ్యక్తి నుండి నేర్చుకుంటే అతను గురువుతో సమానమని, తల్లిదండ్రులను, గురువును, వృత్తిని గౌరవించాలని తద్వారా ఉన్నత స్థానాన్ని పొందుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, నర్సీపట్నం గౌరవ సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) పి షియాజ్ ఖాన్, గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిత్, గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి భరణి, నర్సీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్టా ప్రభాకర్, పలువురు న్యాయవాదులు, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నాగచైతన్య, ఆఖిల్ ఫ్యాన్స్ అధ్వార్యన నూకాంబిక అమ్మవారి భక్తులకు మజ్జిగ పంపిణీ



**అనకాపల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అనకాపల్లి నాగచైతన్య, ఆఖిల్ ఫ్యాన్స్ అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత ఏడాది విడుదలైన యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య నటించిన తండెల్ చిత్రం ఘనవిజయం సాధించింది. ఈ చిత్రానికి అక్కినేని నాగచైతన్య కు తెలంగాణాలో గద్దర్ అవార్డు, ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డులు రావడంతో ఆ శుభ సందర్భంలో అనకాపల్లి నాగచైతన్య అఖిల్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్. భానుచందర్ (అఖి) ఆధ్వర్యంలో అమ్మవారి భక్తులకు ఉచితగా మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనకాపల్లి అక్కినేని అభిమాన సంఘం ప్రతినిధులు మోనో శీను, షేక్ రియాజ్, ముప్పిడి రమణ, డొక్కా రాజు, చందు, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అనకాపల్లి నాగచైతన్య, ఆఖిల్ ఫ్యాన్స్ అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత ఏడాది విడుదలైన యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య నటించిన తండెల్ చిత్రం ఘనవిజయం సాధించింది.

## నేడు అరకులోయలో పిజిఆర్ఎస్ : ఎంపీడీవో వీసం ప్రసాద్



**అరకులోయ, మే 03 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నేడు (సోమవారం) పిజిఆర్ఎస్( ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో వీసం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదివారంవిలేకరులతో మాట్లాడుతూ ప్రతిసోమవారం నిర్వహిస్తున్నట్టు గానే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకుజరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖల అధికారులుతప్పనిసరిగా హాజరవుతారన్నారు.

# అనకాపల్లి జిల్లాను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి



- స్థానిక యువతకే పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు
- అనకాపల్లి మండలం శంకరం ఎస్ సి కాలనీ లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- జిల్లా కు ఏడాదిన్నర కాలంలో 2 లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడులు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వందే
- 1కోటి 50 లక్షలతో నిర్మించిన అంబేద్కర్ సామాజిక భవనం ప్రారంభం
- ముఖ్య అతిథిలుగా హాజరైన మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ

**అనకాపల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా ను పారిశ్రామిక కేంద్రం గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సిఎం రమేష్, మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి మండలం శంకరం ఎస్ సి కాలనీలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు వారు ప్రారంభోత్సవం చేశారు. శంకరం ఎస్ సి కాలనీలో ఎంపీ నిధులు సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని ముఖ్య అతిధులుగా హాజరై వారు ప్రారంభించారు. ముందుగా భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాకు వచ్చే పరిశ్రమలలో మహిళలకు ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీ ల శ్రేణులు పాల్గొన్నారు.

# వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ 'పుస్తక వికాసం'లో చిన్నారులకు ఐదువేల పుస్తకాల పంపిణీ



**కంచరపాలెం , మే 03 (మనసులో మాట) :** వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ చేపట్టిన 'పుస్తక వికాసం' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఐదు వేల పుస్తకాలను పంపిణీ చేసినట్టు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ జిల్లా కన్వీనర్ కె. సుశీల వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం డాబా గార్డెన్స్, అల్లూరి విజ్ఞాన కేంద్రంలో బాల బాలికలతో ఏర్పాటు చేసింది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వేసవిలో పిల్లలను స్మార్ట్‌ఫోన్ల నుంచి పుస్తకాల వైపు మళ్లించేందుకు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 'మంచి పుస్తకం', 'కీట్స్', 'లెర్న్ అండ్ హెల్ప్' సంస్థల సహకారంతో జిల్లా వ్యాప్తంగా పుస్తక పంపిణీ చేపట్టామని తెలిపారు. జిల్లాలో ఉన్న 100 క్లబ్బులు, క్రియేటివ్ లెర్నింగ్ సెంటరులలోని పిల్లల కోసం 5000 పుస్తకాలను అందజేస్తున్నామని తెలియజేశారు. ఒక్కో కేంద్రానికి 50 పుస్తకాల చొప్పున అందజేస్తూ, వీటిని దాతల సహకారంతో భవిష్యత్తులో మినీ లైబ్రరీలుగా తీర్చ దిద్దనున్నట్లు సుశీల వెల్లడించారు. పిల్లలను ఆకట్టుకునేలా రంగు రంగుల బొమ్మలతో, పెద్ద అక్షరాలతో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఈ పుస్తకాలు రూపొందాయన్నారు. పిల్లల్లో పఠనాసక్తిని పెంచడమే లక్ష్యం అని చెప్పారు. ఈ సమ్మర్ క్యాంపులో పిల్లల చేత కథలు రాయించి, వాటిని 'వైజాగ్ కథలు' పేరుతో పుస్తక రూపంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నమన్నారు. పుస్తకాలను విరాళంగా అందించిన శివరాం కృష్ణ, సి.ఏ. ప్రసాద్ కి క్లబ్ వ్యవస్థాపకులు డా. కె. రమాప్రభ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పుస్తకాలు పిల్లల ఊహాశక్తిని పెంచి, వారిలో సామాజిక స్పృహను కలిగిస్తాయని ఆమె ఆకాంక్షించారు.

ఐదేళ్ల నుంచి 14 సంవత్సరముల వయసు పిల్లలకు సంబంధించిన కథల పుస్తకాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎసెన్స్ గ్రూప్ ప్రతినిధి పోలిన దేవి, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సభ్యులు పి. సతీష్, భారతి, మణి, మోదాంబిక, ప్రీతి, పెద్ద సంఖ్యలో బాల బాలికలు పాల్గొన్నారు.

# ట్రై సైకిల్ పంపిణీ చేసిన సత్యసాయి భక్తులు

**దేవరాపల్లి , మే 03 (మనసులో మాట) :** స్థానిక భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ధ్యాన మందిరం ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో సేవా కార్యక్రమంలో భాగంగా రైవాడ గ్రామానికి చెందిన కడియాల ఏరుకునాయుడుకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.కార్యక్రమంలో సత్య సాయిసేవాసంస్థల జోన్ ఇంచార్జ్ సి హెచ్. వి. రవిశంకర్, గురన్నాచారి, పెంటారావు, జగన్నాథం, శంకరరావు, రమణ మూర్తి, లలితాప్రసాద్,రమామణి,రత్నావతి తదితర మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



# పెదబయలు మండల సర్వసభ్యసమావేశంలో ఉపాధి పనుల గుర్తింపులో జాప్యం

### - మండల సమావేశంలో

### ప్రజా ప్రతినిధుల ఆగ్రహం : ఏపీవోను నిలదీత

**పెదబయలు , మే 03 ( మనం న్యూస్ ) :** పెదబయలు మండలంలోని ఉపాధి కూలీలకు సరైన పనులు కల్పించడం లేదని, కొత్త పనుల గుర్తింపులో జాప్యం జరుగుతోందని మండల ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ ఏపీవోను నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా గత సమా వేశ తీర్మానాలు, అభివృద్ధి పనుల ప్రగతిని చదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష చేపట్టారు. మండలంలో ఉ పాధి పనులు లేక కూలీలు వలస బాట పడుతున్నారని సభ్యులు ఆవే దన వ్యక్తం చేశారు. నూతన పనుల గుర్తింపుపై ఏపీవో రామేశ్వరరావును వివరణ కోరారు. బంగా రుమెట్ట నుంచి చిట్రాయిపుట్టు వరకు జరుగుతున్న తారురోడ్డు విస్తరణ పనులు రెండు నెలలుగా నిలిచి పోవడంపై సభ్యులు మండిపడ్డారు. నాలుగు కిలోమీటర్ల మేర మెటల్ వేసి వదిలేయడంతో ద్విచక్ర వాహన దారులు ఇబ్బంది పడుతున్నారని, వాటరింగ్ చేయకపోవడంతో దుమ్ము ధూళి విపరీ తంగా వస్తోందని పేర్కొన్నారు. అధికారుల గైర్హాజరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతగుంట పం చాయతీ ముసిడిపుట్టు గ్రామ సమీపంలో రోడ్డు విస్త రణ కారణంగా పంట కాలువ కల్వర్టు మూతపడిం దని, దీనివల్ల 80 ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి లేదని . వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి




పరిస్థితి లేదని ఎంపీటీసీ బొంజుబాబు సభ దృష్టికి అధికారులను ఆదేశించారు. గోమంగి, రూడకోట తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ పీహెచ్సీల్లో తాగునీటి సౌకర్యం కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ప్లాస్టిక్ రహిత వాతావరణం కోసం స్వచ్ఛరథం అందుబాటులో పడేయకుండా సేకరించి విక్రయిస్తే, కిలోకు రూ. 10 ఉందని తెలిపారు. ప్లాస్టిక్ బాటిళ్లను ఇక్కడక్కడ చెల్లించి స్వచ్ఛరథం వాహనం ద్వారా కొనుగోలు చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యగెడ్డలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు కూలీలు, యువకులు మృతి చెందు తున్నారని, గెడ్డ పరివాహక గ్రామాల్లో దీనిపై అవ గాహన కల్పించాలని కోరారు. సమావేశానికి హాజ రుకాని అధికారులపై తీర్మానం చేసి, సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో శ్యాం సుందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, వైస్ ఎంపీపీ సోనె రాజుబాబు, ఏవో పూర్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాంబిల్లి మండలం వాడ నర్సాపురంలో పారిశుధ్య సంక్షోభం






**రాంబిల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** రాంబిల్లి మండలం వాడ నర్సాపురం గ్రామం ప్రస్తుతం తీవ్రమైన పారిశుధ్య సమస్యలతో కూరుకుపోయింది. మండలంలోని ప్రముఖ మత్స్యకార గ్రామాల్లో ఒకటైన ఈ గ్రామంలో అధిక జనాభాతో పాటు, సమీపంలో జరుగుతున్న ఎన్ఏఓబి నిర్మాణ పనుల కారణంగా వేలాది కార్మికులు నివాసం ఉంటున్నారు. దీంతో గ్రామంపై భారం మరింత పెరిగి, పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి కనిపిస్తోంది. గ్రామంలో ఎటు చూసినా కాలువలు చెత్తతో నిండిపోవడం, రోడ్ల పక్కన మురుగు నీరు నిల్వ ఉ ండడం, చెరువులు మరియు పోరంబోకు భూముల్లో వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలు రోజువారీ జీవనం గడపడం కష్టంగా మారింది. చిన్నపిల్ల లు, వృద్ధులు ముఖ్యంగా ఇబ్బందులు ఎదుర్కొ ంటు న్నారు. స్థానికులు చెబుతున్నదే మిటంటే, మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డైరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని. “ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా అంటువ్యాధి వ్యాపిస్తే గ్రామం మొత్తానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది” అని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను పశువులు, ముఖ్యంగా గోవులు తినడం.

భారతీయ సంస్కృతిలో లక్ష్మీదేవిగా భావించే ఆ గోవులు ప్లాస్టిక్, కుళ్ళిన ఆహార పదార్థాలు తినడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వెటర్నరీ వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాంటి పశువుల నుంచి వచ్చే పాలు చిన్నపిల్లలు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కూడా సూచిస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసినా, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. కనీసం చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించాలి వేలాది మంది నివసిస్తున్న వాడ నర్సాపురం గ్రామంలో పరిస్థితి విషమించక ముందే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడాలంటే పారిశుధ్యంపై తక్షణ చర్యలు అవసరం మండలంలోని ప్రముఖ మత్స్యకార గ్రామాల్లో ఒకటైన ఈ గ్రామంలో అధిక జనాభాతో పాటు, సమీపంలో జరుగుతున్న ఎన్ఏఓబి నిర్మాణ పనుల కారణంగా వేలాది కార్మికులు నివాసం ఉంటున్నారు. దీంతో గ్రామంపై భారం మరింత పెరిగి, పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి కనిపిస్తోంది. గ్రామంలో ఎటు చూసినా కాలువలు చెత్తతో నిండిపోవడం, రోడ్ల పక్కన మురుగు నీరు నిల్వ ఉ ండడం, చెరువులు మరియు పోరంబోకు భూముల్లో వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలు రోజువారీ జీవనం గడపడం కష్టంగా మారింది.

# కెఎన్నార్ ఫౌండేషన్ సేవలు విస్తృతం



**గాజువాక , మే 03 ( మనం న్యూస్ ) :** కెఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. పేద విద్యార్థులకు చేయూత,మురికి వాడల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు,క్రీడాభివృద్ధికి ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ఎక్కువగా ప్రోత్సాహాన్ని ఇస్తున్నట్లు తెలిపారు.గాజువాక బిజెపి కమిటీ ఆధ్వర్యంలో పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయం వద్ద బిజెపి ఏపీ మీడియా ప్యానలిస్టు కరణంరెడ్డి నరసింగరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఫౌండేషన్ ద్వారా 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదరికం తో ఇబ్బందులు పడుతున్న వారికి చేయూత ఇవ్వాలనే దృఢ సంకల్పంతో కేఎన్నార్ ఫౌండేషన్ ను నెలకొల్పామని దీని ద్వారా ప్రతినెల సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటిదాకా పట్టణ ప్రాంతానికే పరిమితమైన సేవలు ఇకమీదట గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో విస్తృతం చేయనున్నట్లు చెప్పారు. దేశంలో నిబద్ధత కలిగిన భారతీయ జనతా పార్టీలో తాను కొనసా గుతూ ఉండడం,పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడం,పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.తాను చేపట్టిన ప్రతి పనికి వెన్నంటూ ఉంటూ తన కుటుంబ సభ్యులు ప్రోత్సహిస్తూ వస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు డాక్టర్ గొర్లె సత్యనారాయణ,గూటూరు శంకర్రావు,సిరసపల్లి నూకరాజు ,బాటా శ్రీనివాస్,జనసేన రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, కరణం. కనకారావు, గంధం వెంకటరావు, ఆర్మీ గోవింద్ ,మడక రమేష్,తాతారావు, నాగేశ్వరరావు రోహిణి,భువనేశ్వరి, శివపార్వతి,యువశ్రీ ,వరలక్ష్మి,వనజ,ప్రకాష్, సోంబాబు, యల్లాజీరావు, రంగనాయకులు ,అశోక్, వెంకటరమణ,పేర్ల అప్పారావు, వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వినోద్ బాలు, జాగారపు శ్రీను,గంధం సాయి,ఏఎన్ఆర్ ,నాగరాజు, అప్పలరాజు, సత్యారావు, సురేష్ రెడ్డి,కృష్ణారెడ్డి,శ్రీను, సిరసపల్లి అప్పారావు, జనపరెడ్డి మణి, పైడిరాజు,దాడి నూకరాజు,రమాదేవి,దుర్గా ప్రసాద్,భవాని, నాగబాబు శర్మ,రామారావు, గంటా సింహాచలం, నారాయణ మూర్తి ,మనోహర్ ,భోగిరాజు,రవీంద్ర,సత్యనారాయణ ,సత్తిబాబు,బాబూరావు , గోవింద్,సోమునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి శ్రీరామమూర్తి వర్ధంతి సభలో వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు ఉద్ఘాటన!




**పార్వతీపురం , మే 03 ( మనం న్యూస్ ) :** ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, పోరాటాల రథసారధి కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి 5వ వర్ధంతి సభ ఆదివారం పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అధ్యక్షతన జరిగింది ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుబ్బరావమ్మ, సీనియర్ నాయకులు ఏం కృష్ణమూర్తి, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి కిషోర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దానం, శ్రీరామమూర్తి సతీమణి ఆర్ శ్రీదేవి, సిపిఎం నాయకులు ఎన్ వై నాయుడు, కె రామస్వామి, ఆర్ వేణు పెద బొండపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎం పకీరు నాయుడు, రాజు తదితరులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో శ్రీరామమూర్తి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని ఆ లోటును పూడ్చే విధంగా ప్రజా సమస్యలపై నికరంగా పరిష్కారం దిశగా పోరాడటమే శ్రీరామ్మూర్తి మనం ఇచ్చిన ఘన నివాళి అని వక్తలు కొనియాడారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో శ్రీరామమూర్తి చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. తోటపల్లి నిర్వాసితుల సమస్యలపై, జంఝావతి ప్రాజెక్టు సాధనకు, పట్టణంలో చిల్లర వర్తకులు, ఆటో, రిక్షా కార్మికుల సమస్యలపై ఆయన అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. పార్వతీపురం ప్రాంతంలో ప్రజలు ఎలాంటి సమస్యతో వచ్చినా వారందరికీ నేనున్నాను అన్న భరోసాతో ఆయన వ్యవహరించే వారని అలాంటి వ్యక్తిత్వం అరుదైనదని వక్తలు పేర్కొన్నారు, రోజురోజుకు రైతాంగ సమస్యలు, కార్మికుల సమస్యలు పెరుగుతున్నాయని ఈ సమస్యలపై నికరమైన పోరాటాలను నిర్వహించడం ద్వారా శ్రీరామమూర్తి ఆశయాల సాధనకు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, వి ఇందిర,బి వి రమణ,పి రాజశేఖర్, కోరాడ ఈశ్వరరావు, మర్రి శ్రీనివాసరావు, కొల్లి సాంబమూర్తి, కే సీతారాం,ప్రజా సంఘాల నాయకులు వై మన్మధరావు,బి లక్ష్మి,బి సూరిబాబు, పాకల సన్యాసిరావు,జి తులసి ,ఎం గౌరీ, గవర వెంకటరమణ, రెడ్డి రమణమూర్తి, బిడ్డిక ప్రకాష్, కరణం రవీంద్ర, జి కృష్ణ శ్రీరామ్ మూర్తి గారి కుటుంబ సభ్యులు రెడ్డి సత్యనారాయణ విశ్వనాథం, ఉదయకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మర్యాదపూర్వక కలయిక

**గాజువాక , మే 03 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ 87 వార్డు లో కి తొలిసారిగా ఒక ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన అధ్యక్షులు కె కె రాజుకు గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జి శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అయినటువంటి కేకే రాజు కి సాల్వాతో సత్కరించి కృతజ్ఞతలను తెలియజేశారు వార్డు అధ్యక్షులు బొడ్డ గోవిందు మరియుపార్టీ సీనియర్ నాయకుల కలిసి జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిత్రాడ వెంకటరమణ, ప్రగడ శ్రీని వాస్, ముద్దపు దామోదర్,దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు, చిన్నప్పన్న తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వేసవి క్రీడా శిక్షణ ప్రారంభించిన నునపర్తి శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్




**అచ్యుతాపురం , మే 03 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేసవి క్రీడల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నునపర్తి శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ఆర్ .వి..వి. నగేష్ ,విశాఖ జిల్లా బాల్ ప్రధాన కార్యదర్శి గొంప నరసింహానాయుడు గారు, క్లబ్ వ్యవస్థాపకులు పెదపూడి శంకర్రావు గార్ల చేతుల మీదుగా నునపర్తి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా ప్రాంగణమునందు ఉదయం 9 గంటలకు బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ యొక్క కోచింగ్ క్యాంప్ సుమారు 45 రోజులు పాటు జరుగుతుందని క్రీడాకా రులందరూ మంచి క్రమశిక్షణతో ఈ యొక్క వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. ఈ సందర్భం గా క్రీడలతో పాటు చదువులో రాణించిన జాతీయ స్థాయి క్రీడాకారుడు పి. గంగాధర్ 587/600, మరొక రాష్ట్రస్థాయి క్రీడాకారుడు కే. నవదీప్ 575/600 మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్ ఆర్ వి వి నగేష్ మెమెంటోస్ అందజేసే క్రీడలు చదువులకు అవరోధం కాదని ఈ విద్యార్థులు నిరూపి ంచారని వీరిని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి మాసవరపు అప్పారావు, కోచ్ డి. శ్రీను, డి రమేష్, రెడ్డి దేముడు, డి .నరేష్, క్లబ్ కార్యవర్గ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## ఉప్పిలి శివరామకృష్ణ కు 2 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్



**గాజువాక , మే 03 ( మనం న్యూస్ ) :**గాజువాక నియోజ కవర్గం 73 వ వార్డు సింహగిరి కాలనీలో తీవ్రమైన అనారోగ్యంతో మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఉప్పిలి మురళీకృష్ణ. పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి గాజువాక పల్లా శ్రీనివాసరావు తీసుకొని వెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే ఆ కుటుంబా నికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయలు మెడికల్ ఖర్చులు ఇవ్వడం జరిగింది. శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో అందచేసారు. ఈ కార్యక్రమంలో 73వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింగూరి అనంత్. కమిటీ శివప్రసాద్, 73వ టిడిపి నాయకులు పంచదారలు హరికృష్ణ పాల్గొన్నారు.

## కాలుష్య కోరల్లో చిక్కుకున్న దుప్పుతూరు

## గ్రామాన్ని తరలించి,గ్రామ లో పోలీసు పికెట్ ఎత్తివేయాలి : సిపిఎం



**అచ్యుతాపురం , మే 03 ( మనం న్యూస్ ) :** దుప్పితూరు గ్రామాన్ని సిపిఎం పార్టీ బృందం పర్యటించడం జరిగింది. నిన్న దుప్పుతూరు గ్రామంలో ప్రజలపై నిర్భద కాండ ప్రయోగించి అక్రమ అరెస్టులకు పాల్పడి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ఇది అత్యంత దుర్మార్గం. కంపెనీలకు భూములు ఇచ్చిన నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా గ్రామ ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించడన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది .

ఈ సందర్భంగా సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు ,సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా దుప్పుతురు గ్రామాన్ని తరలిస్తామని అనేక హామీలు ఇచ్చారు. నేటికీ గ్రామాన్ని తరలించకపోగా నేడు గ్రామం చుట్టూ గోడ కట్టి దుప్పుతూరు గ్రామ ప్రజలకు ఉపాధి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అన్యాయమని అన్నారు. దుప్పుతూరు గ్రామాన్ని తరలింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలని లేదంటే గ్రామ ప్రజలు అందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. దుప్పితూరు గ్రామ ప్రజలు అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ప్రమాదకర కంపెనీలు వదులుతున్న కాలుష్యం వల్ల అనేక మంది ప్రజలు చనిపోయారు. జబ్బులు తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. తక్షణం గ్రామాన్ని తరలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ రొంగలి రాము ,మండల కమిటీ సభ్యులు కూంద్రపు సోము నాయుడు ,రమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గొర్లె కృష్ణవేణి ఎజిపి గా నియామకం



**అనకాపల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చోడవరం కోర్టుల సముదాయంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ( ఎజిపి) గా గొర్లె కృష్ణవేణి నియమితులయ్యారు. అనకాపల్లి లో ఆదివారం అనకాపల్లి వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎజిపి గొర్లె కృష్ణవేణి కి పలువురు అభినందనలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు కూశీద్రపు భీమ, లాలం కన్నాజీ మాట్లాడుతూ వెలమ కుటుంబ ఆడపడుచు, వెలమ సంక్షేమ సంఘం లో కీలకంగా వ్యవహరిస్తూ అందరికీ విశేష సేవలు అందిస్తున్న ఎజిపి కృష్ణవేణి కు అభినందనలు వ్యక్తం చేశారు . అలాగే కృష్ణవేణి ఎజిపి గా నియమి తులవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ పదవికే వన్నె తెచ్చే విధంగా వ్యవహ రించి ఎజిపి కృష్ణవేణి మరిన్ని పదవులు చేపట్టిసేవలంది ంచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కుంద్రపు భీమ, కార్యదర్శి లాలం కన్నాజీ, సంఘ ప్రతినిధులు లాలం బైరాగి నాయుడు, పైలా సన్యాసి నాయుడు, రాజాన అప్పారావు, పైలా గోపి, వంటాకు జగదీష్ బాబు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, రుత్తల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జి.కె. వీధి మండలం - బొడ్డమాను పాకలు గ్రామ సమస్యలపై ఆగ్రహం వ్యక్తం



**గూడెం/ సీలేరు , మే 03 ( మనం న్యూస్ ) :** జి.కె. వీధి మండలం పరిధిలోని బొడ్డమాను పాకలు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జి కిల్లో రాజన్, (ఎల్ ఎల్ బి ) జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఎం జన్మం గృహాల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు టెక్నికల్ సమస్యల కారణంగా ఇప్పటికీ జమ కాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇప్పటికే పనులు పూర్తి చేసిన లబ్ధిదారులు డబ్బులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే, ప్రభుత్వం కొత్తగా జోడించిన రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) కూడా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదని, వెంటనే చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలపై కూడా ఆయన గట్టిగా స్పందిస్తూ, రెవిన్యూ పట్టాలను తిరిగి సర్వే చేసి, నిజమైన హక్కుదారు లకు న్యాయం చేయాలని కోరారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను త్వరగా పరిష్కరిం చాలని అధికారులను హెచ్చరించారు. అదేవిధంగా, ఫారెస్ట్ అధికారులు గ్రామంలోకి వచ్చి గిరిజనులపై ఒత్తిడి చేయడం ఆపాలని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులను గౌరవిస్తూ, వారి జీవనోపాధికి భంగం కలిగించే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

పీఎం జన్మం గృహాల పెండింగ్ బిల్లులను వెంటనే జమ చేయాలి. టెక్నికల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. కొత్తగా మంజూరైన రూ. 1 లక్ష నిధులను ఆలస్యం లేకుండా చెల్లించాలి. రెవిన్యూ పట్టాలపై రీ-సర్వే నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలి. ఫారెస్ట్ అధికారుల ఒత్తిడి చర్యలను వెంటనే నిలిపివేయాలి. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతా మని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గర్సింగి కొత్తూరు గ్రామంలో ఘనంగా శ్రీ సామలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం



- యువ నాయకుడు గట్టిరెడ్డి కొండలరావు(జికే )10000 రూపాయలు విరాళం

**దేవరాపల్లి, మే 03 ( మనం న్యూస్ ) :** మండలంలో గల గర్సింగి పంచాయతీ, గర్సింగి కొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సామలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన అన్నసంతర్పణకు గ్రామ యువ నాయకుడు గట్టిరెడ్డి కొండలరావు (జి కే )ఆలయానికి ?10,000 నగదు, 20 కేజీల బూంది స్వీట్‌ను విరాళంగా అందించారు. అంతేకాకుండా, ఆలయ నిర్మాణ సమయంలో పైలా ప్రసాదరావు ద్వారా ?30,000 విరాళం ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, గోరంట్ల దేవుడు, చెరుకు దేవుడు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.గ్రామస్తులందరూ ఐక్యంగా పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.ఆలయ ప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని, అమ్మవారి కృప అందరిపై ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ఏర్పాటు



**భీమునిపట్నం, మే 03 ( మనం న్యూస్ ) :** స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులుగా పోలిశెట్టి వెంకటరమణమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య దేవస్థాన సంఘం అధ్యక్షులు గా కొత్త రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిళ్ళ కృష్ణశాస్త్రి ( బాబీ ), కోశాధికారిగా ఉసిరికల అప్పలరాజు (ప్రతాప్ ), ఆర్యవైశ్య ప్రార్థన మందిరం అధ్యక్షులుగా కట్టమూరి వెంకన్న బాబు (వినయ్ ), ప్రధాన కార్యదర్శిగా కంచర్ల కామేశ్వరరావు (కామేష్ ), కోశాధికారిగా బోండా కిరణ్ కుమార్ లను సభ్యులు ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా పులవర్తి హరీష్, ప్రధాన కార్యదర్శిగా ఉసిరికల రాజేష్, కోశాధికారిగా ఉసిరికల గుప్తా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులు గా మాద పార్వతీశం, పోలిశెట్టి వెంకటేష్ ఉండగా పెద్దలు ముమ్మిడి శెట్టి సత్యానందం, పులవర్తి రాము, ఉసిరికల బంగారురాజు, బోండా బాలాజీ మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**- పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్ లలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ : జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మే 03 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2026 మే 04 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై 2026 మే 04 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ తెలియచేశారు. జీవీఎంసీ వెస్ట్ జోన్ కార్యాలయం 52 వ వార్డు లో గల ఎన్. ఎ .డి కొత్త రోడ్డు , గౌరీ నగర్ లో పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది. నార్త్ జోన్ కార్యాలయం 51 వ వార్డులో మాధవధార ఉడా లేఅవుట్, ఆర్ . టి. ఎ ఆఫీస్ రోడ్డు, పంప్ హౌస్ వెనుక ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేయడమైనది. అగనంపూడి జోన్ కార్యాలయం 85వ వార్డులో పెదమడక, శివాలయం రోడ్డు , వినాయక టెంపుల్ సమీపములో గల రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది. కావున ప్రజలు ఈ పై జోన్ల ప్రదేశాలను గమనించవలసిందిగా కోరుచూ ,మిగిలిన అన్ని జోన్ల కార్యాలయాలు యధాస్థానంలో ఉన్నాయని తెలిపారు.

## సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు ప్రారంభం

**భీమునిపట్నం, మే 03 ( మనం న్యూస్ ) :** స్థానిక జడ్జి కోర్టు సముదాయంలో నూతనంగా సివిల్ జడ్జి కోర్ట్ (సీనియర్ డివిజన్)ను విశాఖ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మరియు ఏ.పి.హై కోర్టు జస్టిస్ రవినాథ్ తిలహరి మరియు ఏ.పి. హై కోర్టు జస్టిస్ చీమలపాటి రవి ఆదివారం ప్రారంభించారు. ప్రథమ సీనియర్ సివిల్ జడ్జి గా డి. సోని భాధ్యతలు స్వీకరించి కోర్టు నిర్వహించారు.అనంతరం భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. జనార్ధన రావు మాట్లాడుతూ గత 5 ఏళ్లుగా సివిల్ కోర్టు కోసం చేస్తున్న కృషి నేటితో ఫలించిందని అన్నారు. ఇకపై 20 లక్షలు నుండి 50 లక్షల లోపు సివిల్ వివాదాలు అన్నీ ఇక్కడే పరిష్కరించుకోవచ్చని తెలియచేశారు. కోర్టు ఏర్పాటుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశాఖ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి చిన్నంశెట్టి రాజు, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి వెంకటరమణ లను సత్కరించారు.



ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు పి. వెంకటేశ్వర రావు, ఎం ఎస్ గౌతమ్ ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## దేవాలయాల్లో కెమెరాలు అమర్చుకోండి

**- దొంగతనాలను అరి కట్టండి..పోలీస్ శాఖ సూచనలు పాటించండి**

**చింతూరు , మే 03 ( మనం న్యూస్ ) :** దేవాలయాల్లో సీసీ కెమెరాలు అమర్చుకొని దొంగతనాలను అరికట్టాలని దేవాలయాల కమిటీలను చింతూరు సిఐ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల దేవాలయాల్లో దేవుళ్ళ నగలు దోచుకోవటం, కానుకల డిబ్బిలను పగలగొట్టి దోచుకు వెళ్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ జిల్లా ఎస్పీ అమిత్ క బర్దర్, ఎస్పి హేమంత్ ఆదేశాల మేరకు చింతూరు

పోలీస్ సర్కిల్లో ఉన్న దేవాలయాల్లో దేవుళ్ళ విగ్రహాలపై ఉన్న నగలను దేవస్థానాల కమిటీలు తీసివేసి భద్రపరచుకోవాలని, అలాగే హుండీలోని డబ్బును ఎప్పటికప్పుడు లెక్కించుకోని బ్యాంకుల్లో జమ చేసుకోవాలని చింతూరు సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. , దేవాలయాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత, అపరిచిత వ్యక్తులు ఎవరైనా తిరుగుతుంటే వెంటనే తమకు తెలియజేయాలనికోరారు. దేవాలయ కమిటీవారు చొరవ తీసుకొని దొంగతనాలను అరికట్టడానికి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## ఆధునిక ప్రయత్నం శిధిలమైన భవనం..ఒకరి మృతి



**విశాఖపట్నం, ఏప్రిల్ 29 ( మనం న్యూస్ ) :** విశాఖ గాజువాక వికాస్ నగర్ లో ఆదివారం సాయంత్రం ఓ భవనం ఉప్ప కూలింది. భవనానికి జాక్స్ సహాయంతో ఇంటిని పైకి లేపే సమయంలోఈ ఘటన చోటుచేసుకుంది.ఒక్కసారిగా కుప్పకూలడంతో ఒకరు మృతి చెందగా మరో ఏడుగురికి గాయాలయ్యాయి.సంఘటన స్థలానికి న్యూ పోర్ట్ పీఎస్ పోలీసులు చేరుకున్నారు. భవనం శిధిలాల కింద మరో ముగ్గురు చిక్కుకు పోయినట్లు తెలుస్తుంది. రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధి కూలీలకు ముఖ హాజరు యాప్ రద్దు చేయాలి: రీమల నవభారత్



**చింతపల్లి, మే 03 ( మనం న్యూస్ ) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత హాజరు యాప్ తీవ్ర ఇబ్బందులకు దారి తీస్తోందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ రీమల నవభారత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు, స్మార్ట్‌ఫోన్ లేమి, వృద్ధులకు యాప్ వినియోగం తెలియకపోవడం వంటి కారణాలతో కూలీలు హాజరు నమోదు చేయలేకపోతున్నారని ఆయన తెలిపారు. ఫలితంగా అనేక మంది కూలీలు తమ వేతనాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు: నెట్‌వర్క్ లేని మన్యం ప్రాంతాల్లో యాప్ పనిచేయకపోవడం వృద్ధులు, నిరక్షరాస్యులకు మొబైల్ వినియోగంలో ఇబ్బందులు ముఖ గుర్తింపు సరైన విధంగా పనిచేయక హాజరు నమోదు కాకపోవడం ఫీల్డ్ అసిస్టెంట్ ఫోన్లపై ఆధారపడాల్సిన పరిస్థితి హాజరు నమోదు ఆలస్యం వల్ల వేతనాలు నిలిచిపోవడం టెక్నాలజీ పేరుతో పేదల జీవనోపాధిని దెబ్బతీయకూడదని ఆయన హెచ్చరించారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి, పాత మస్టర్ రోల్ లేదా కాగితపు హాజరు విధానాన్ని పునరుద్ధరించాలని సూచించారు. లేకపోతే కూలీలకు ఉచిత స్మార్ట్‌ఫోన్లు, సరైన నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. “ఉపాధి హామీ పథకం పేదలకు హక్కు, భిక్ష కాదు. టెక్నాలజీ సహాయకరంగా ఉండాలి గానీ శాపంగా మారకూడదు” అని రీమల నవభారత్ అన్నారు.

## మునగపాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళం



**మునగపాక , మే 03 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రం మునగపాక శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం నిమిత్తం అనకాపల్లి వాస్తవ్యులు  కొణతాల హనుమంతరావు  శాంతి దేవీ =ం. 2,00,000/–రూపాయలు చందా ఇవ్వడం జరిగినది. వారికి వారి కుటుంబానికి శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని నిర్వాహకులు  ఆకాంక్షించారు.

# బలవంతపు భూసేకరణ చేపడితే ప్రతిఘటించక తప్పదు!

**అనకాపల్లి/ చీడికాడ , మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం బైలుపూడి, ఏ అగ్రహారం, జి కొత్తపల్లి, చిన గోగాడ పంచాయతీ పరిధిలో బలవంతంగ భూసేకరణ చేపడితే రైతులు నుండి ప్రతిఘటన తప్పదని సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం అయిన  విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాల ఇలా ఉన్నాయి, గత సంవత్సరం సోలార్ ప్లాంట్ కు భూములు తీసుకుంటామని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేప్పిన ప్పటినుండి రైతులు ఆందోళన రూపంలో తమ అభిప్రాయం తెలియ జేస్తు పలు మార్లు ధరఖాస్తులు పెట్టుకుని వ్యతి రేకించడం జరుగుతుందన్నారు. అయిప్పటికి రైతులపై కేసులు పెట్టిస్తామని స్తానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రైతులను బెదిరి స్తున్నారని,ఇటువంటి బెదిరింపులకు బయలు పూడి, జి కొత్తపల్లి, ఏ అగ్రహారం,చిన గోగాడ గ్రామాలు లోని  రైతులు భయపడ బోరన్నారు.సోలార్ ప్లాంట్ కు భూ కేటాయింపులు చేయానీ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సోలార్ ప్లాంట్ కు నిర్మాణానికి కావలసిన 260 ఎకరాలు భూమి బైలపూడి,ఏ అగ్రహారం,జి కొత్తపల్లి, చిన గోగాడ గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి సోలార్ ప్లాంట్ కు కేటా యింపులకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. 300  మంది రైతుల నుండి 260 ఎకరాలు డిఫారం మెట్టు భూములు లాక్కుంటున్నారు, ఇప్పటికే అచ్చుతాపురం ఎరియాలో 9,500 పరవాడ ప్రాంతంలో ని 2,500 ఎకారాలు భూములు ఎస్ ఈ జడ్ లకు కేటాయింపులు జరిగాయని అక్కడ పూర్తి స్థాయిలో కంపెనీలు నిర్మాణం జరగలేదన్నారు. కోద్దిపాటి భూముల్లో, నిర్మాణం జరిగిన కంపినిలు కూడా విదేశాల్లో నిషేదించిన కంపెనీలను ప్రమాద కరమైన కంపెనీలను ఇక్కడకు తీసుకు వచ్చి నిర్మాణాలు చేసారని తెలిపారు. దీని వలన అప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కంపెనీల ద్వారా వచ్చే వ్యర్దాలను అక్కడ సముద్రలోకి వదలి పెడుతు న్నారని మరి ఇక్కడ అదే ప్రమాద కరమైన కంపెనీలు



తీసుకోస్తె వ్యర్దాలను ఎక్కడకు పంపిస్తారో స్పష్టం చేయాలని ప్రశ్నించారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మించి విషం చిమ్మే కంపెనీలు తీసుకువచ్చి ప్రజలు ప్రాణాలను పచ్చటి పంట పోలాలను నాశనం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని,తెలిపారు.భూములు కేటాయింపు జరగిన ప్పుడే ఏ కంపినీలు పెడాతారో ముందుగా రైతులకు తెలియ జేయాలని కోరారు. భూసేకరణకు రైతుల నుండి అనుమతి పొంది, వారి భూమితో పాటు వారి భూమి లోని చెట్లకు కూడా నష్టపరిహారం అందించిన తర్వాతే భూమిని ఎస్ ఈ జెడ్ కోసం కేటాయింపు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే రైతులకు చేబున్నారని అసలు రైతులు భూములు ఇవ్వబోమని చేప్పినప్పుడు రైతులను బలవంతం చేయడం దెనికని ప్రశ్నించారు  ఎస్ ఈ జడ్ పేరుతో ప్రజలు జీవితాలను నాశనం చేసె ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఇది నమ్మి రైతులు మోస పోవద్దని అన్నారు. జిల్లాలోని మాడుగుల నియోజక వర్గంలో అత్యధిక రిజర్వేయర్లు ఉన్నాయని అత్యదిక భూములు వ్వసాయానికి యోగ్యమైన భూములని అభూముల్లో పరిశ్రమలు పెట్టె కన్నా వ్వవసా యానికి అనుభంద మైన శ్రమలు వ్వవసాయాన్ని ఎలా అబివృద్ధి చేయాలో అలోచించాలని కోరారు ఇప్పటికే పరవాడ అచ్చుతాపురం ఎరియా సెజ్జల్ వలన జరిగే ప్రమాదాలు మోసాలు స్థానికులకు ఉపాధి ఇవ్వకుండా ఎలా మోసం చేస్తు న్నారో మనం చూస్తున్నా మని,తెలిపారు ఇక్కడ కూడా అదే పరిస్థితి ఎర్పడు తుందని అన్నారు రైతులు ఎట్టిపరిస్థితు ల్లోనూ భూములు ఇవ్వబోరని ఎమ్మెల్యే రైతులను బలవంతం చేస్తె రైతులు నుండి ప్రతిఘటన తప్పదని దేముడు నాయుడు స్పష్టం చేశారు.

# సలసలా కాగుతున్న వంట నూనె ధరలు..!!

## - సామాన్యుడికి శిరోభారం



**ఆనందపురం, మే 03 ( మనం న్యూస్ ) :** నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ, వంటనూనెల ధరల విపరీత పెరుగుదల సామాన్య ప్రజానీకాన్ని ఆర్థిక సంక్షోభపు అంచులకు నెట్టివేస్తోంది. గృహిణుల వంటగది వ్యయ నియంత్రణ సవాలుగా మారగా, మధ్యతరగతి కుటుంబాల జీవనశైలి గణనీయంగా దెబ్బతింటోంది. రోజువారీ అవసరాల్లో కీలక స్థానాన్ని ఆక్రమించిన వంటనూనె, ఇప్పుడు విలాసవస్తువుల సరసన నిలుస్తున్నదన్న భావన ప్రజల్లో నెలకొంటోంది. ఈ ధరల పెరుగుదల వెనుక అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, రవాణా వ్యయాల విపరీత వృద్ధి వంటి అనేక పరస్పర సంబంధిత కారణాలు ఉన్నట్లు ఆర్థిక విశ్లేషకులు సూచిస్తున్నారు. దిగుమతులపై ఆధారపడే నూనెగింజల సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయి. ఫలితంగా, కేవలం ఒక నెల వ్యవధిలోనే వంటనూనెల ధరలు సుమారు 22 శాతం వరకు పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సామాన్యుడిపై భారంగా మారిన ధరల వాస్తవ చిత్రం: ప్రస్తుతం మార్కెట్‌లో వంటనూనెల ధరలు ఇలా ఉన్నాయి సూర్యకాంతి నూనె: కిలోకు రూ. 180 నుండి రూ. 200కు పెరుగుదల పామాయిల్: రూ. 120 నుండి రూ. 145కు పెరుగుదల వేరుశనగ నూనె (5 కిలోల డబ్బా): రూ. 1000 నుండి రూ. 1150కు పెరుగుదల రైస్ బ్రాన్ నూనె: లీటరుకు రూ. 150 నుండి రూ. 165కు పెరుగుదల ఈ ధరల పెరుగుదల గృహ ఖర్చులపై తీవ్ర ప్రభావం చూపుతూ, సాధారణ కుటుంబాల నెలవారీ బడ్జెట్‌ను అసమతుల్యంగా మారుస్తోంది. ఇదే సమయంలో సోయాబీన్, ఆవ నూనెల ధరలు కూడా పెరుగుదల దిశగా పయనించడంతో వినియోగదారులకు ప్రత్యామ్నాయాల కొరత ఏర్పడింది.

ఈ పరిణామాలు గృహ వినియోగదారులకే కాకుండా హోటల్ వ్యాపారులు, చిరుతిళ్ల తయారీదారులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఉత్పత్తి వ్యయాలు పెరగడంతో ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగే ప్రమాదం నెలకొంది. ఈ సంక్షోభ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని దిగుమతి సుంకాల సడలింపు, ధర నియంత్రణ చర్యలు చేపట్టకపోతే, సామాన్యుడి గృహవ్యయం మరింత అసహన స్థాయికి చేరే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో సాధారణ భోజనంలో కూర కంటే నూనె ఖర్చే అధికమవుతుందన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.


# జిల్లా టాపర్ శ్రీలేఖను సత్కరించిన ఎమ్మెల్యే రాజు



**చోడవరం, మే 03 ( మనం న్యూస్ ) :** పది పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్ గా అత్యుత్తమ ఫలితాలు (595/600) సాధించిన ఉపాధ్యాయుల లలితా శ్రీలేఖను శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. స్థానిక గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ భవనంలో జరిపిన కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కందర్ప కృష్ణమూర్తి, అధ్యక్షులు పుట్రేవు శ్యాం ప్రసాద్ లు మాట్లాడుతూ పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి చోడవరానికి మంచి పేరు తీసుకువచ్చిన శ్రీలేఖ అభినందనీయురాలు అన్నారు. ఇదే స్ఫూర్తితో కొనసాగి భవిష్యత్తులో తల్లిదండ్రులకు, చోడవరంకు చరిత్రలో కనీవిని ఎరుగని మంచి పేరు తీసుకురావాల్సిందిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విజేత తల్లిదండ్రులు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, ఎం.ఎస్.ఎల్ జోగేశ్వరి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, మాజీ అధ్యక్షుడు ఏ.ఆర్.జి శర్మ, పట్టణ సీనియర్ న్యాయవాదులు కందర్ప రామేశం (రమేష్), మంథా గౌరీ శంకర్, చెల్లూరి కృష్ణమూర్తి, విహిర వ్యవస్థాపకులు ఎం.ఆర్.ఎల్. కృష్ణ ప్రద్యుమ్న, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ ఏ.వీ.ఎస్.ప్రసాద్ రావు, గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ కార్యదర్శి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వింజమూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ హెచ్ఎం గా చంద్రకళ

**ఆనందపురం, మే 03 ( మనం న్యూస్ ) :** ఆనందపురం కేజీబీవీ పాఠశాలలో కొత్త ప్రధానోపాధ్యాయురాలిగా చంద్రకళ బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం నుండి బదిలీపై వచ్చిన ఆమె శనివారం అధికారికంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన బగ్గాం నాగమణి తన బాధ్యతలను చంద్రకళకు అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కొత్త ప్రధానోపాధ్యాయురాలికి స్వాగతం పలికి, ఆమె పర్యవేక్షణలో



పాఠశాల మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలపై చంద్రకళ ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

# ఆకట్టుకున్న పౌరాణిక నాటక ప్రదర్శన



**భీమునిపట్నం, మే 03 ( మనం న్యూస్ ) :** భీమిలి సాగర తీర స్నేహితుల అసోసియేషన్ సారధ్యంలో భీమిలి బీచ్ గ్రంధాలయం ప్రాంగణం లోఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన పౌరాణిక నాటక ప్రదర్శన విక్షకులను ఆకట్టుకుంది. విశాఖపట్నానికి చెందిన సుప్రసిద్ధ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ వారిచే ఈ పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. నంది అవార్డు గ్రహీతలు మరియు ప్రముఖ రంగస్థల నటీనటులు సత్యహరిశ్చంద్ర (పౌరాణికం) నాటక ప్రదర్శన ఇచ్చారు. సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ఈ ప్రదర్శన జరిగింది.

# చంద్రబాబు పాలనకు జేజేలు

**- అంబటి వ్యాఖ్యలను ఖండిస్తూ లక్ష సంతకాల**





**దేవరాపల్లి , మే 03 ( మనం న్యూస్ ) :** వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చేపట్టిన లక్ష సంతకాల సేకరణలో భాగంగా ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ని తారువ టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన దగ్గర సంతకం సేకరించారు. ఈ సందర్భంగా బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైసీపీ అసభ్య రాజకీయాలపై ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాల నకుసంఘీంభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తారువ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుషికొండలో ఎన్ఐఏ పోలీసుస్టేషన్

**విశాఖ క్రైమ్ , మే 03 ( మనం న్యూస్ ) :** జాతీయ భద్రత, ఉగ్రవాద నిర్మూలన ప్రధాన లక్ష్యంగా దర్యాప్తు చర్యలు మరింత ముమ్మరం చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సన్నద్ధమైంది. దీనిలో భాగంగా బీచ్‌రోడ్డులో పెదరుషి కొండ కేంద్రంగా నూతన ఎన్ఐఏ పోలీసుస్టేషన్ కొలువు దీరింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే తీవ్ర నేరాలు, దేశ భద్రతకు ముప్పు కలిగించే కార్యకలాపాలపై మరింత వేగంగా స్పందించేందుకు ఇది తోడ్పడనుంది. ఇప్పటి వరకు ఎన్ఐఏ బ్రాంచ్‌గా ఉన్న ఈ కార్యాలయాన్ని అధికారిక పోలీసుస్టేషన్‌గా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేవలం ఒక ప్రాంతం, జిల్లాకు పరిమితం కాకుండా రాష్ట్రస్థాయి స్టేషన్‌గా పూర్తి పరిధిని కల్పిస్తున్నట్లు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ అధికారిక ఉత్తర్వులు అందించారు.

# మే 5,6 తేదీల్లో హాజరత్ బాబా తాజుద్దీన్ షాహ్ ఔలియా వారి ఉర్సు ఉత్సవం




**విశాఖపట్నం, మే 03 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం యారాడ కొండపై ఉన్న హజరత్ బాబా తాజుద్దీన్ షాహ్ ఔలియా వారి 36వ ఉర్సు ఉత్సవాలు ఈనెల మే 5, 6 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు దర్గా కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5వ తేది మంగళవారం రాత్రి 7గ"లకు దైవ గ్రంధం ఖురాన్ పఠనంతో మొదలుకానుందని,రాత్రి 9గ"లకు భక్తులందరికీ విందు కార్యక్రమం, రాత్రి 10గ"లకు (సందల్) గంధం తయారీ, 06 వ తేది బుధవారం మధ్యాహ్నం 12:15గ'లకుగుసుల్,2:15గ"లకు చందనం సమర్పించడం జరుగుతుందన్నారు.ఉదయం ఫజర్ నమాజ్ అనంతరం 5:30గ"ల నుండి బాబా వారి చాదర్ ఊరేగింపు అనంతరం చాదర్ సమర్పణ (పవిత్ర వస్త్రం), ఫాతిహా దరూధ్ ప్రత్యేక ప్రార్ధనలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6గ"ల వరకు (తబురుఖ్) ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని,ఈ ఉత్సవాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని దర్గా కమిటీ సభ్యులు కోరారు.ఈ ఉర్సు పురస్కరించుకొని హజరత్ బాబా తాజుద్దీన్ షాహ్ ఔలియా దర్గా కు చూడముచ్చటగా రంగురంగుల విద్యుత్ లైట్లను అమర్చి నట్టు కమిటీ తెలిపింది.


# కేజీబీవీ హెచ్ఎం గా చంద్రకళ

**ఆనందపురం, మే 03 ( మనం న్యూస్ ) :** ఆనందపురం కేజీబీవీ పాఠశాలలో కొత్త ప్రధానోపాధ్యాయురాలిగా చంద్రకళ బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం నుండి బదిలీపై వచ్చిన ఆమె శనివారం అధికారికంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన బగ్గాం నాగమణి తన బాధ్యతలను చంద్రకళకు అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కొత్త ప్రధానోపాధ్యాయురాలికి స్వాగతం పలికి,





ఆమె పర్యవేక్షణలో పాఠశాల మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలపై చంద్రకళ ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.


# 12 న కె .జె పురంలో రాష్ట్ర స్థాయి భజన పోటీలు!

**- విజేత గ్రూపులకు నగదు బహుమతులు.!!**

**మాడుగుల, మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కస్పాజగన్నాధపురం లో ఈ నెల 12 న రాష్ట్ర స్థాయి భజన పోటీలు నిర్వహించనున్నారు.బాల హనుమాన్ జయంతోత్సవంలో భాగంగా ఈ ఆధ్యాత్మిక పోటీలు ఏర్పాటు కానున్నాయి.విజేతలకు ఆసక్తి కరమైన బహుమతులు కూడా ప్రకటించారు. మొత్తం పది బహుమతులు అందివ్వడానికి ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ప్రధమ విజేత కు రు.పదిహేను వేలు, ద్వితీయ బహుమతిగా రు.పదివేలు, తృతీయ, నాలుగు బహుమతులుగా రు.ఎనిమిది,రు.ఆరువేలు గా అనౌన్స్ చేశారు .రు.5వేలు ,రు.4వేలు, రు.3వేలు, రు.2,వేలు. రు.పదిహేనువందలు తదుపరి విజేతలకు అందజేస్తారు.దాతలు పెంటకోట అచ్చియమ్మ ( గోవాడ) మనుమలు రు.పదివేలు( ద్వితీయ) ఆడారి జగ్గప్పారావు ( సాఫ్ట్వేర్) రు.ఎనిమిదివేలు(తృతీయ) రాపేటి భాస్కరరావు రు.రెండువేలు( తొమ్మిది),.పెంటకోట జగదీష్ రు.పదిహేనువందలు( పదో విజేత కు) నగదు బహుమతులు గా అందివ్వడానికి ముందుకొచ్చారు.ప్రధమ బహుమతి తో పాటు మిగిలిన విన్నర్స్ కు సంబంధించిన బహుమతులకు దాతలు ముందుకు రావలసి ఉంది.రాష్ట్ర స్థాయిలో జరగనున్న ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలలు నుంచి పెద్ద ఎత్తున భక్తులు, సేవకులు హాజరై బాల అంజన్న ఆశీస్సులు అనుగ్రహం పొందాలని జాతర నిర్వాహక కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.అదే రోజు మధ్యాహ్నం నుంచి హనుమయ్య ప్రాంగణం లో భక్తులకు ప్రసాద వితరణ (అన్నసమారాధన) ఏర్పాటు చేశారు.

# ప్రతిభ కు పట్టం..టీడీపీ లో కష్టపడేవారికి గుర్తింపు : ఏజిపి కృష్ణవేణి కి ఘన సన్మానం



**చోడవరం , మే 03 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చోడవరం కోర్టుల సముదాయం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా గొర్లె కృష్ణవేణి నియమితులైన సందర్భంగా చోడవరం ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ మండలం లో అందరికీ సుపరిచితురాలు కృష్ణవేణి ఏ జి పి గా నియమితులవ్వడం చాలా ఆనందంగా ఉందని ఆ పదవికి వన్నె తెచ్చేవిధంగా వ్యవహరించి మరిన్ని పదవులు స్వీకరించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా తెలుగు దేశం పార్టీ లో ప్రతిభకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, కష్ట పడేవారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది అనడానికి కృష్ణ వేణి కి ఏ జి పి గా అవకాశం రావడమే ఉదాహరణ అన్నారు. సందర్భంగా ఏజీపీగా నియమితులైన కృష్ణవేణి మాట్లాడుతూ తనను గుర్తించి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు కి, చంద్రబాబు నాయుడు కి జీవితాంతం రుణపడి ఉంటానని,న్యాయబద్ధం గా తన కర్తవ్యం నిర్వహిస్తానన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు,పేద బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్,చోడవరం టౌన్ ప్రెసిడెంట్ చిన్న,యువ నాయకులు నౌడు సుధ, సకురు కోటి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గునూరు మూలి నాయుడు,జనసేన జిల్లా కార్యదర్శి సిరిపురపు రమేష్, సీనియర్ నాయకుడు సింగంపల్లి రమేష్ చోడవరం అధ్యక్ష ,ఉపాధ్యక్షులు వంటాకు జగదీష్ బాబు,ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, వరదా శ్రీనివాసరావుభారీ స్థాయిలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోడవరం లో ఘనంగా శ్రీ వేద మాత గాయిత్రి లిఖిత గ్రంథ యంత్ర ప్రతిష్ట





**చోడవరం , మే 03 ( మనం న్యూస్ ) :** మే 03, అనకాపల్లి జిల్లా చోడవరం లో శ్రీ గణేష్ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వేదమాత గాయత్రి లిఖిత గ్రంథ యంత్ర ప్రతిష్ట కార్యక్రమాన్ని ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కందర్ప కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్ఎల్ కృష్ణ ప్రద్యుమ్న హాజరయ్యారు. వేద రుత్వికులు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, శ్రీ సూక్త పురుష సూక్త విధానాల్లో వేదమాత గాయత్రీ దేవి హవనం, హోమాఖ్యం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గాయత్రి లిఖిత గ్రంథాలు యంత్ర ప్రతిష్టాపన చేశారు. ప్రతిరోజు త్రికాల సమయాలలో అవకాశం ఉన్నంతవరకు ప్రతి బ్రాహ్మణుడు గాయత్రి జపం చేయడం సర్వసిద్ధిని ఇస్తుందని ఎమ్మార్ ఎల్ కృష్ణ ప్రద్యుమ్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పుత్రేవు శ్యాంప్రసాద్, కార్యదర్శి వింజమూరి శంకర్, సీనియర్ న్యాయవాదులు మంథా గౌరీ శంకర్, కందర్ప రమేష్, చెల్లూరి కృష్ణమూర్తి ఏ.ఆర్.జి.శర్మ, విశ్రాంత ఉపాధ్యాయులు గుంటూరు సత్యనారాయణ మూర్తి, బీహెచ్ దక్షిణామూర్తి, ఎం.వీరన్న పంతులు, బిజెపి నియోజకవర్గ అధ్యక్షుడు కందర్ప రమణమూర్తి, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ ఏవీఎస్ ప్రసాద్ రావు, వేద రుత్వికులు ధవళ శ్రీను, ధవళ ప్రసాద్, పాకల రామకృష్ణ బ్రాహ్మణ సంఘం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లల్ని విధిగా పాఠశాలలలో చేర్పించాలి : అనకాపల్లి కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, మే 03 ( మనం న్యూస్ ) :** బడి ఈడు పిల్లల్ని విధిగా పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకరం తీసుకున్న బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించుటలో భాగంగా ఆదివారం సాయంత్రం అనకాపల్లి మున్సిపాలిటీలో గల భీమునిగుమ్మం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మున్సిపల్ హై స్కూల్ నందు బడి ఈడు గల 5 గురు పిల్లల్ని 1 వ తరగతి లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జాయిన్ చేయుట జరిగినది. అదే ప్రాథమిక పాఠశాల నకు చెందిన ప్రధానోపాధ్యాయులు యొక్క కుమార్తె ను 1 వ తరగతి లో జాయిన్ చేయుటపట్ల గ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అభినందిచారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ గిడ్డి అప్పారావు నాయుడు పాల్గొని విద్యార్థుల ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో విద్యార్థులను జాయిన్ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో ఆయేషా, అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు వై రాణి, డి ఇ ఓ అప్పారావు నాయుడు, పాల్గొన్నారు.

# పది పరీక్షల విజేతలను సత్కరించిన పద్మశాలి సంక్షేమ సేవా సంఘం



**చోడవరం , మే 03 ( మనం న్యూస్ ) :** మే 03, పది పరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను చోడవరం శ్రీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆదివారం ఘనంగా సన్మానించింది. సభ్యుల పిల్లలు, పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శ్రీ పద్మశాలి సంక్షేమ సంఘం పెద్దల ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పదిలో విజేతలైన ఇమంది యశ్వంత్, కోమాకుల సత్య శ్రీజ, కె. గిరీష్న, నేమాల శివ ప్రణీత్, బొజ్జ అనురాధ, బొజ్జ అనూష లను సత్కరించారు. ప్రోత్సాహకంగా రూ. 1,000లు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సప్ప కొండల రావు, కార్యదర్శి కోసూరు నారాయణరావు, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ చుక్కల వెంకట రమణ, కార్యవర్గ సభ్యులు బొజ్జ రామారావు, దొడ్డి వరాహమూర్తి, బొజ్జా రామారావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆనందపురం వద్ద తప్పిన భారీ ప్రమాదం..లారీని ఢీకొన్న కారు



**ఆనందపురం, మే 03 ( మనం న్యూస్ ) :** ఆనందపురం సమీపంలో ఆదివారం ఉదయం ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న ఒక లారీ, కారును ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భారీ లోడుతో వెళ్తున్న ఒక లారీని ఆపేందుకు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడానికి ప్రయత్నించారు. అయితే, లోడు ఎక్కువగా ఉండటంతో వాహనం అదుపులోకి రాక ముందున్న కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదం కారణంగా హైవేపై ఒక్కసారిగా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు, స్థానికులు ఊరట చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాలను పక్కకు తొలగించారు.

# వెల్లంకి సర్వీస్ రోడ్డుపై ప్రమాదం : ఇద్దరికి తీవ్ర గాయాలు



**ఆనందపురం, మే 03 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం వెల్లంకి సర్వీసు రహదారిలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయ పడ్డారు. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందున్న ఆటోను తప్పించే ప్రయత్నంలో వాహన నియంత్రణ కోల్పోవడంతో ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ హైవే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శభాష్ పోలీస్ అన్నా! విద్యార్థినికి అండగా నిలిచిన సీఐ అప్పారావు



**మల్కాపురం, మే 03 ( మనం న్యూస్ ) :** పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసే వారే కాదు, అత్యవసర సమయంలో మానవత్వంతో ప్రజలకు అండగా నిలిచే మనుషులని మరోసారి నిరూపించారుమల్కాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది. నగరంలో ఆదివారం నిర్వహించిన నీట్--2026 పరీక్షకు హాజరుకావడానికి పార్వతీపురం నుండి వచ్చిన బెహరా హిమబిందు అనే విద్యార్థిని, తనతోపాటు అవసరమైన పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. పరీక్ష సమయం దగ్గరపడుతుండటంతో ఎగ్జామ్ హాల్లోకి అనుమతి లభించదేమోనన్న భయంతో కన్నీళ్లు పెట్టుకుంది. అదే సమయంలో విధుల్లో ఉన్న మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు ఈ పరిస్థితిని గమనించి, వెంటనే స్పందించారు. విద్యార్థినికి ధైర్యం చెప్పి, ఆలస్యం కాకుండా చర్యలు చేపట్టారు. తన సిబ్బందిలోని కానిస్టేబుల్‌ను వెంటనే మోటార్ బైక్‌పై శ్రీహరిపురంలోని ఫోటో స్టూడియోకు పంపించి, స్వంత ఖర్చులతో అత్యవసరంగా ఫోటోలు తీసేలా ఏర్పాట్లు చేశారు. అతి తక్కువ సమయంలో ఫోటోలు సిద్ధం చేసి, హిమబిందును తిరిగి పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చి, సమయానికి ఎగ్జామ్ హాల్లోకి పంపించారు. దీంతో ఆ విద్యార్థిని ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాయగలిగింది. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, పోలీసులు చూపిన మానవత్వానికి మెచ్చుకున్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని స్పందించిన సీఐ గొలగాని అప్పారావు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సమయస్ఫూర్తితో స్పందించి, ఒక విద్యార్థినికి భవిష్యత్తు దిశ చూపిన మల్కాపురం సీఐకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

**విజయనగరం , మే 03 ( మనం న్యూస్ ) :** జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. అర్జీదారులు తమ దరఖాస్తులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా పేర్కొనాలని, సమస్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను జతపరచాలని కోరారు. గతంలో ఫిర్యాదు చేసిన వారైతే, దానికి సంబంధించిన పాత అర్జీ రశీదును తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అర్జీ స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఎస్ఎంఎస్ సౌకర్యం కల్పించిందని, పరిష్కారం తర్వాత నోటీసులు/ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చని పేర్కొన్నారు.

### భూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్'

ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహించబడుతుంది. ముగ్గురు ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు వీఆర్వోలు తమ వద్ద ఉన్న రికార్డులతో ఈ క్లినిక్‌కు హాజరవుతారు. రైతులు తమ భూ వివాదాలు, మ్యుటేషన్లు లేదా ఇతర రెవెన్యూ సమస్యల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక కథనం

## పత్రికా స్వేచ్ఛపై అవమానం..!! సమకాలీన సమాజానికి హెచ్చరిక

**ఆనందపురం, మే 03 ( మనం న్యూస్ ) :** పత్రికా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం. అది కేవలం ఒక హక్కు మాత్రమే కాకుండా, సమాజంలోని అన్యాయాలను వెలికితీసే శక్తివంతమైన సాధనం కూడా. అలాంటి పత్రికా స్వేచ్ఛకు అవమానం కలిగే ప్రతి సంఘటన సమాజం మొత్తం ఆలోచించాల్సిన అంశం. ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు పత్రికా రంగం ప్రతిష్ఠను ప్రశ్నార్థకంగా నిలబెడుతున్నాయి. ఒకవైపు పత్రికా స్వేచ్ఛను రక్షించాల్సిన బాధ్యత ఉన్నా, మరోవైపు కొన్ని సందర్భాల్లో అన్యాయాలపై స్పష్టమైన స్పందన లేకపోవడం విచారకరం. ఇది కేవలం వ్యక్తుల సమస్య మాత్రమే కాదు; వ్యవస్థాత్మక నిర్లక్ష్యానికి ప్రతిబింబం. పత్రికా సంఘాలు, యూనియన్లు ఉన్నప్పటికీ, అవి సమయోచితంగా స్పందించకపోవడం సమాజంలో విస్మయాన్ని కలిగిస్తోంది. అన్యాయం తమవరకు వచ్చినప్పుడు మాత్రమే స్పందించడం, ఇతరుల సమస్యలను ఉపేక్షించడం ఒక నైతిక సంక్షోభాన్ని సూచిస్తోంది. సమూహ ప్రయోజనం కోసం ఏర్పడిన సంస్థలు వ్యక్తిగత లేదా పరిమిత ప్రయోజనాలకే పరిమితమవడం దురదృష్టకరం. సమాజంలో "ఒకదానికి ఒక స్పందన" అన్న సూత్రం ఉంటే, అది పత్రికా రంగానికి మరింత బలంగా వర్తించాలి. ఒక అన్యాయం జరిగితే మొత్తం రంగం స్పందించాల్సిన స్థాయిలో ఉండాలి. కానీ నిశ్శబ్దం పెరుగుతున్న సందర్భాలు, పత్రికా విలువల పట్ల అనాసక్తిని సూచిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కేవలం వార్తలను ప్రసారం చేయడమే కాదు; నిజాన్ని నిలబెట్టడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, అధికారాన్ని జవాబుదారీగా నిలబెట్టడం కూడా. అలాంటి బాధ్యత ఉన్న రంగం తన అంతర్గత సమస్యలపైనా న్యాయపరమైన, ధైర్యవంతమైన దృక్పథాన్ని చూపాల్సిన అవసరం ఉంది. పత్రికా సంఘాలు మరియు సంబంధిత సంస్థలు ఈ పరిస్థితిని గంభీరంగా పరిగణించాలి. మౌనం అనేది అంగీకారానికి సమానమవుతుంది. అందుకే సమిష్టి చైతన్యం, నైతిక ధైర్యం, మరియు స్వీయ పరిశీలన ఈ రంగానికి అత్యవసరం. చివరగా చెప్పాల్సిందేమంటే---పత్రికా స్వేచ్ఛను కాపాడటం అంటే కేవలం మాటలతో కాదు, కార్యాచరణతో నిరూపించాలి. నిజాన్ని నిలబెట్టే రంగం తనలోని లోపాలను కూడా నిజాయితీతో ఎదుర్కొనగలిగినప్పుడే అది ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టగలదు. (జి. రవి కిషోర్ పట్నాయక్. సీనియర్ జర్నలిస్ట్)




# జూన్ నుంచి సంజీవని

### జిల్లాలోని తొమ్మిది పీహెచ్‌సీలు, 66 యూపీహెచ్‌సీల్లో అమలుకు రంగం సిద్ధం



**విశాఖపట్నం , మే 03 ( మనం న్యూస్ ) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన, అత్యాధునిక వైద్య సేవలను అందించడంతోపాటు వ్యాధి వివరాలను డిజిట లైజ్ చేసే సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం, టాటా సంస్థ సంయుక్తంగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ (డింక్) ద్వారా ఈ సేవలను అందించే సంజీవని ప్రోగ్రామ్‌ను అమలుచేయనుంది. తొలుత సీఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవ ర్గమైన కుప్పంలో దీనిని అమలుచేయగా, మంచి ఫలితాలు వచ్చాయి. దీంతో జూన్ నుంచి రాష్ట్రమంతటా అమల్లో భాగంగా జిల్లాలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 66 అర్బన్ హెల్త్ సెంటర్స్‌ను ఎంపిక చేశారు. మెరుగైన సేవలందించేందుకు డీపీఎంవో, డీపీవో, ముగ్గురు మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి రోగి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు వైద్య సేవలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా డిజిటలైజ్ చేస్తారు. ఇందు కోసం ప్రతి కేంద్రంలో పేషెంట్ కేర్ కో-ఆర్డినేటర్ (పీసీసీ) ను నియమించనున్నారు. ఇప్పటికే విలేజ్ హెల్త్ క్లినిక్‌ల్లో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను పీసీసీలుగా నియమించనున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో స్టాఫ్ నర్సుల్లో ఒకరిని పీసీసీలుగా నియమిస్తారు. నియోజక వర్గస్థాయిలో ఆయా కేంద్రాలను పర్యవేక్షించేందుకు అనుగుణంగా పేషెంట్ కేర్ మేనేజర్‌ను నియమించ నున్నారు. వీరు ఆయా ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగి వివరాలను ఆన్‌లైన్ చేయడం, ఇంటికి వెళ్లిన తరువాత ఫాలోఅప్ బాధ్యతను తీసుకుంటారు. ఆస్పత్రికి వచ్చిన రోగికి అభా ఐడీ క్రియేట్ చేయడం, వివరాలను హెల్త్ ఎక్స్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం, రోగి సమస్యను బట్టి క్లినికల్, నాన్ క్లినికల్‌గా వర్గీకరించి వైద్య సేవలు అందిం చడం, ఆస్పత్రిలో వైద్యుడు అందుబాటులో లేకుంటే వర్చువల్‌గా రాష్ట్రస్థాయిలో ఉన్న డింక్ సెంటర్ వైద్యుడితో మాట్లాడించడం, ఆరోగ్య శిబిరాలు, అపాయింట్‌మెంట్ వివరాలను రోగులకు అందిస్తారు. నూతన విధానంలో కాగిత రహితంగా సేవలుంటాయి. ఆన్‌లైన్‌లో రోగి వివరాలను నమోదు చేయడం వల్ల ఎక్కడికి వెళ్లినా అభా ఐడీ ఎంటర్ చేయగానే రోగికి సంబంధించిన పూర్తి సమాచారం లభిస్తుంది. మెడికల్ ఆఫీసర్ వద్దకు వెళ్లిన తరువాత ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. అనంతరం అవసరమైతే పరీక్షలు చేయించి ఫలితాలను సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేస్తారు. డాక్టర్ సూచించిన మందులను అందించిన తరువాత ఆ వివరాలను డిజిటలైజ్ చేస్తారు. రోగి ఆస్పత్రి నుంచి వెళ్లే ముందు మరోసారి పీసీసీని కలిస్తే డాక్యుమెంట్లును స్కాన్‌చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. రిఫరల్ ఉంటే వివరాలను రోగికి చెబుతారు. సంజీవని ప్రోగ్రామ్‌ను వచ్చే నెల నుంచి అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి వెళే వరకు రోగులకు సహకరించేందుకు కో-ఆర్డినేటర్లు ఉంటారు. ప్రతి సమాచారాన్ని పీసీసీ కో-ఆర్డినేటర్లు డిజిటలైజ్ చేస్తారు. దీనివల్ల భవిష్యత్తులో రోగి ఎక్కడకు వెళ్లినా గత ఆరోగ్య సమాచారం తెలుస్తుంది. అభా ఐడీ ఎంటర్ చేయగానే వివరాలు డిస్‌ప్లే అవుతాయి. ఇది మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు దోహదపడుతుంది. జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 3,034 మంది పరీక్ష తప్పారు. మొత్తం 28,928 మంది పరీక్షలకు హాజరుకాగా 25,894 మంది (89.51శాతం) ఉత్తీర్ణులయ్యారు.